క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): మండల పరిధిలోని వెంకటాపూర్(కె) గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ భాగ్యలక్ష్మి జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆమెకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కల్వకుంట సొసైటీ చైర్మన్ అందె కొండల్ రెడ్డి, మండల ప్రచార కార్యదర్శి లంబడి స్వామి, అక్కల చంద్రం, సత్యం, నాయకులు దయాకర్, సంఘ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పద్మకు బీఫామ్.. కార్యకర్తల హర్షం



టపాసులు కాల్చుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

పాపన్నపేట(మెదక్): మెదక్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పద్మాదేవేందర్‌రెడ్డికి బీఫామ్ ఇచ్చారు. దీంతో ఆదివారం పాపన్నపేట మండల బీఆర్ఎస్ నాయకులు పటాసులు కాల్చి బీఆర్ఎస్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏడుపాయల పాలకవర్గ చైర్మన్ బాలాగౌడ్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు కుబేరుడు, మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.

దొరల పాలన ఇంకెన్నాళ్లు?

వెల్దుర్తి(తూప్రాన్): పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రస్తుతం దొరలపాలన కొనసాగుతుందని, త్వరలో గడీల పాలనకు ప్రజలు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారని టీడీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుట్టి రాజు, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి హన్మంత్ వెంకటరమణ రావు అన్నారు. వెల్దుర్తిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి వెల్దుర్తి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దళిత బంధు, బీసీ బంధు వంటి పేరిట సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించకుండా కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని అన్నారు. ఉద్యోగ ప్రకటనలు వాయిదా వేయడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని ప్రవలిక మృతిపై అసత్య ప్రకటనలు చేయడం విచారకరమన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబురాలు



సంబురాలు జరుపుకుంటున్న నాయకులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు మొదటి విడతలో మైనంపల్లి రోహిత్ రావుకు టికెట్ కేటాయించడంపై సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఈసారి కాంగ్రెస్‌ను గెలిపించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి చెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంజా మహేందర్, నసీరొద్దీన్, మధుసుదన్‌రెడ్డి, కాకి రాజయ్య, జీట్టి మారుతి, వెంకటేశ్, పంజా బాబు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

చేరికలు



దామోదర సమక్షంలో పార్టీలో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు

అల్లాదుర్గం(మెదక్): మండల పరిధిలోని రాంపూర్, వెంకట్‌రావ్‌పేట, చెవెళ్ల గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ సమక్షంలో రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి దామోదర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి, కాంగ్రెస్ నాయకులు బల్‌రాం, నర్సింహరెడ్డి, సంగమేశ్వర్, మధు, సురేశ్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, సాయిరెడ్డి, వీరయ్యస్వామి, పాపయ్య, కిరణ్, సంజీవరెడ్డి, రఘురామ్ రెడ్డి, రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన శరన్నవరాత్రులు

ఆలయాల్లో భక్తుల రద్దీ

జిల్లా వ్యాప్తంగా ఆదివారం దేవి శరన్న వరాత్రులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయా ఆలయాల్లో అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవార్లను దర్శించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. ఆయా గ్రామాల్లో దుర్గామాత విగ్రహాల ప్రతిష్ఠకు మండపాలను ఏర్పాటు చేశారు. అలాగే పలు గ్రామాల్లో భక్తులు దుర్గామాలను ధరించారు.



పెద్దశంకరంపేటలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు



కొల్చారం(నర్సాపూర్): వరిగుంతంలో..



శివ్వంపేటలో బాలాత్రిపురసుందరి దేవి



మనోహరాబాద్(తూప్రాన్): కాళ్లకల్‌లో ..



కౌడిపల్లి(నర్సాపూర్): తునికిలో..



చిన్నశంకరంపేట(మెదక్): కొర్విపల్లిలో..



కౌడిపల్లి(నర్సాపూర్): వెల్మకన్నలో బాలత్రిపుర సుందరిదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు



చిలప్‌చెడ్(నర్సాపూర్): చాముండేశ్వరి అమ్మవారికి నిర్వహిస్తున్న మహాభిషేకం

అబ్దుల్‌కలాం అడుగుజాడల్లో నడవాలి

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి గ్రామంలో దివంగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఇండియన్ మిస్సైల్ మాంన్‌గా పిలవబడే కలాం క్షిపణి వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. యువత ఆయన అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వరూపదశరత్ గౌడ్, నాయకులు శాబొద్దీన్, ధనంజయ, సురేశ్‌సెట్, వీరయ్య, రాజేశ్వర్‌గౌడ్, శంకరయ్య, భరత్, రాజేశ్వర్‌గౌడ్, మొగులయ్య, విఠల్, భూషణం, దుర్గయ్య, భూమయ్య, చెన్నయ్య, గోవర్ధన్, హషం, పాండు, సంగమేశ్వర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



బొడ్మట్‌పల్లిలో కలాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వేతనాలు చెల్లించండి

గ్రామ పంచాయతీ సిబ్బంది ఆవేదన

మెదక్ కలెక్టరేట్: గ్రామపంచాయతీ కార్మికులు పస్తులుండాల్సిన పరిస్థితి నెలకొందని, ప్రభుత్వం 3 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ అన్నారు. ఆదివారం ఆమె మెదక్‌లో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ సిబ్బందికి మూడు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోతే కుటుంబ పోషణ ఎలా జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పండగ పూట గ్రామాల్లో పారిశుద్ధ్య పని ఎలా నిర్వహిస్తారని మండిపడ్డారు.

బహుజనుల భవిష్యత్ మరిచిన పాలకులు

నర్సాపూర్: బహుజనుల భవిష్యత్‌ను అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు విస్మరించాలని జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నరేశ్ ఆరోపించారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గంలో బహుజనుల జనాభా అధికంగా ఉన్నా నామినేట్ పదవులు వారికి దక్కక పోవడం విచారకరమని అన్నారు. జనాభా ప్రాతిపదికన ప్రధానంగా దళితుల తర్వాత గిరిజనులు ఉన్నా.. నామినేటెడ్ పదవులు తమకు దక్కడం లేదని అన్నారు. బీసీలకు కొన్ని నామినేట్ పదవులు ఇచ్చినా ఎస్సీ, ఎస్టీలకు అధికార బీఆర్ఎస్ చేసిందేమిలేదన్నారు. నియోజకవర్గంలోని ఎస్సీలకు ముమ్ముందు ఎంపీపీ పదవుల్లో రిజర్వేషన్ కల్పించడంతో పాటు ఇతర పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కుక్కర్‌పేలి యువకుడికి గాయాలు

చిన్నశంకరంపేట(మెదక్): కుక్కర్ పేలి యువకుడికి తీవ్రగాయాలైన సంఘటన చిన్నశంకరంపేటలో ఆదివారం చోటు చేసుకుంది. మండల కేంద్రంలోని మేకల స్వామి ఇంట్లో కుక్కర్‌లో కూర చేస్తుండగా విజిల్ రావడంతో దానిని ప్రెస్ చేశాడు. ఇదే సమయంలో ఒక్కసారిగా కుక్కర్ పేలడంతో తల, ముఖంపై వేడి ఆవిరి పడి ముఖంపై గాయాలయ్యాయి. వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.

మహిళా రైతులకు సన్మానం



రైతువేదికలో మహిళా రైతులను సన్మానిస్తున్న వ్యవసాయ అధికారులు

కౌడిపల్లి(నర్సాపూర్): మహిళా కిసాన్ దివాస్ సందర్భంగా ఆదివారం మండలంలోని తునికి రైతువేదికలో ఏఈఓ రాజశేఖర్‌గౌడ్ మహిళా రైతులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఆధునిక పద్ధతుల్లో సాగుతో పాటు పంట మార్పిడి, కూరగాయలు, పూలు ఇతర పంటలను సాగు చేస్తు ఆదర్శంగా నిలుస్తున్న ముత్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన జాల అంజమ్మ, తునికి గ్రామానికి చెందిన సుజాతను సన్మానించారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ.. రైతులు పంట మార్పిడి తప్పనిసరిగా చేయాలన్నారు. ఓకే రకమైన పంటలు వేయకుండా కూరగాయలు ఇతర పంటలను సాగు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏటీఎం కిరణ్, రైతులు పాల్గొన్నారు.

తునికి కేవీకేకు అవార్డు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల పరిధి తునిలోని డాక్టర్ డి. రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం(కేవీకే)కు రైతునేస్తం పురస్కారం లభించినట్లు శాస్త్రవేత్త శంభాజీ దత్తాత్రేయ నల్కర్ ఆదివారం తెలిపారు. ముప్పవరపు ఫౌండేషన్ ఆధ్వర్యంలో తునికి కేవీకేలో సేంద్రియ సాగు అభివృద్ధి, నేల ఆరోగ్యం కోసం చేసిన కృషికి అవార్డు వచ్చినట్లు తెలిపారు. పద్మశ్రీ డాక్టర్ ఐవీ సుబ్బారావ్ రైతునేస్తం 19వ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణ జిల్లా గన్నవరంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కేవీకే ఉద్యాన శాస్త్రవేత్త ఎం.శ్రీనివాస్‌కు అవార్డును అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కేవీకే చైర్మన్ వినోద్‌రావ్, సురేందర్‌రెడ్డి, గ్రామీణ వికాస ఫౌండేషన్ చైర్మన్ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



అవార్డు అందుంటున్న శాస్త్రవేత్త

రోడ్డు చదును

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామ శివారులో రైల్వే అండర్‌పాస్ నిర్మాణ పనులు కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేశాడు. దీంతో పక్కనే రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రం మాసాయిపేట, డివిజన్ కేంద్రం తూప్రాన్‌కు వెళ్లాలంటే సుమారు 10 కిలోమీటర్ల చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే. అండర్‌పాస్ సమీపంలో ఉన్న బ్రిడ్జి పక్కనున్న పంట చేనుల నుంచి వచ్చే నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. వాహనదారులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ శంకర్ యాదవ్ సొంతంగా మొరం పోయించి జేసీబీ సాయంతో చదును చేయించారు. దీంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



సీఎం వ్యక్తిగత కార్యదర్శికి మాతృ వియోగం

రామాయంపేట(మెదక్): సీఎం కేసీఆర్ వ్యక్తిగత కార్యదర్శి పెంటపర్తి రాజశేఖర్‌రెడ్డి తల్లి రత్నమ్మ (80) ఆదివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె చికిత్స పొందుతూ ఆస్పత్రిలో మృతి చెందింది.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ శ్రీనివాస్ తెలిపారు. ఆయా గ్రామాల కార్యకర్తలందరూ హాజరు కావాలని కోరారు.

చదువుతో పాటు క్రీడలు ముఖ్యం

నర్సాపూర్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు సైతం ముఖ్యమేనని గిరిజన గురుకుల సంస్థ మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల కోఆర్డినేటర్ సంపత్‌కుమార్ హితవు పలికారు. మూడు రోజులుగా నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల పాఠశాల, కాలేజీలో జరుగుతున్న జోనల్-1 స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతూనే ఆటలపై శ్రద్ధ చూపాలని, క్రీడలతో అనేక లాభాలు ఉంటాయని వివరించారు. స్పోర్ట్స్‌మెన్‌కు ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్ సదుపాయం ఉంటుందని చెప్పారు. క్రీడలతో శరీర దారుఢ్యంతో పాటు ఆరోగ్యంగా ఉండొచ్చని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల, కాలేజీ ప్రిన్సిపాల్ భిక్షమయ్య, ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.



విజేతలకు మెడల్స్ అందిస్తున్న కోఆర్డినేటర్, గురుకులాల సిబ్బంది

బీవీ రాజు సేవలు మరువలేని

నర్సాపూర్: శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకుడు, దివంగత పద్మభూషణ్ డాక్టర్ బీవీ రాజు సేవలు మరువలేనివని, నిరంతరం సమాజానికి సేవ చేసే గొప్ప వ్యక్తి అని బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్‌దూబె అన్నారు. ఆదివారం దివంగత డాక్టర్‌పద్మభూషణ్ డాక్టర్ బీవీ రాజు జయంతిని పురస్కరించుకొని సొసైటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా కాలేజీలోని బీవీరాజు విగ్రహానికి ప్రిన్సిపాల్‌తో పాటు కాలేజీలోని ఆయా బ్రాంచీల హెచ్‌ఓడీలు, ఇతర సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాలేజీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. నర్సాపూర్‌లోని ప్రభుత్వ ఆస్పలోని రోగులకు, వృద్ధాశ్రమంలోని వారికి పండ్లు వంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు కాలేజీ డీన్స్, హెచ్‌ఓడీలు ఇతర ప్రతినిధులు జగన్, మురళీ కృష్ణ, రాయుడు, మధుబాబు, మృణాళిని, కృష్ణరావు, సృజన, వరుస్, పూర్ణచందర్, ఉదయ్, నీలాద్రి, కాంతారావు, బాపిరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



బీవీ రాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, డీన్స్, హెచ్‌ఓడీలు, ప్రతినిధులు

కార్యకర్తలకు అండగా ఉంటా

చేగుంట(తూప్రాన్): బీజేపీ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులతో మండలాధ్యక్షుడు వెంగల్‌రావు దుబ్బాక రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ దర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీజేపీ గెలుపు కోసం పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. ఉద్యమ సమయం నుంచి పని చేసిన నాయకులకు బీఆర్ఎస్‌లో సముచిత న్యాయం కల్పించడం లేదని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు పని చేస్తానని పేర్కొన్నారు. బీజేపీలో చేరిన వారిలో పలువురు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సర్పంచులు, మాజీ సర్పంచులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు భూపాల్, వైస్ ఎంపీపీ రాంచంద్రం, మాజీ ఎంపీపీ కర్ణ పాండు, మాజీ సర్పంచ్‌లు బాలచందర్, రఘువీర్, నాగభూషణంతో పాటు బీజేపీ నాయకులు ఉన్నారు.



ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరుతున్న వెంగళ్‌రావు

కుమ్మరుల అభివృద్ధికి కృషి



నర్సాపూర్: కుమ్మరి సంఘం ప్రతినిధులను సన్మానిస్తున్న సభ్యులు



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి శంకరయ్య

నర్సాపూర్: కుమ్మరుల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా ఎంపికైన కుమ్మరి నగేశ్ చెప్పారు. ఆదివారం మండల కుమ్మరి సంఘం ఎన్నికలు నర్సాపూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైనా నగేశ్ మాట్లాడుతూ.. కుమ్మరుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా నగేశ్, గౌరవ అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా బోవయ్య, మహేశ్, ప్రధాన కార్యదర్శిగా జ్ఞానేశ్వర్, కోశాధికారిగా గణేశ్ తదితరులు ఎంపికయ్యారని వివరించారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ కన్వీనర్ సురేందర్, పట్టణాధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రతినిధులను సంఘం సభ్యులు సన్మానించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మట్టి కుండలు, మట్టి పాత్రల తయారీ కోసం కుమ్మరులకు ఆధునిక యంత్రాలు, ఉచిత విద్యుత్ ఇవ్వాలని కుమ్మర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకరయ్య డిమాండ్ చేశారు. ఆదివారం కౌడిపల్లిలో మండల కుమ్మర సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుమ్మరులు మట్టి కుండలు, ఇతర మట్టి పాత్రల తయారీ కోసం ఆధునిక యంత్రాలు ఇవ్వడంతో పాటు ఉచిత విద్యుత్ అందజేయాలన్నారు. కుమ్మరులకు ఆధునిక పద్ధతిలో మట్టిపాత్రలు తయారు చేయడంపై శిక్షణ ఇచ్చి వందశాతం సబ్సిడీపై రుణాలు ఇవ్వాలన్నారు. కుమ్మరులందరికీ బీసీబంధుతో పాటు జిల్లా కేంద్రాల్లో స్థలం కేటాయించాలన్నారు. ఆలయాల్లో అర్హత ఉన్న కుమ్మరులను అర్చకులుగా నియమించాలన్నారు. కుమ్మర మట్టి లభించే కుంటలు, చెరువులను ప్రభుత్వం కాపాడాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం నర్సాపూర్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి గంగయ్య, మొగులయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మర సంఘం మండలాధ్యక్షుడిగా మొగులయ్య

కౌడిపల్లి(నర్సాపూర్): కుమ్మర సంఘం మండల అధ్యక్షుడిగా మొగులయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం కౌడిపల్లిలో జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరయ్య, నర్సాపూర్ ప్రచార కార్యదర్శి గంగయ్య ఆధ్వర్యంలో మండల నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మొగులయ్య, గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, ప్రచార కార్యదర్శిగా మల్లేశం, సంయుక్త కార్యదర్శిగా నాగరాజు, సోషల్‌మీడియా కార్యదర్శిగా వెంకటేశం, సభ్యులుగా అశోక్, వెంకటేశం, విఠల్, శేఖర్, కృష్ణ, శ్రీను, రాజు, శ్రీనివాస్, నర్సింలు తదితరులు ఎన్నుకున్నారు. కుమ్మరుల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

బీఆర్ఎస్ మేనిఫెస్టో సంబురాలు

జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేశారు. దీంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని తిన్నారు. బీఆర్ఎస్ అధిక మెజార్టీతో గెలుస్తుందని అన్నారు.



నార్సింగిలో బాణాసంచ కాలుస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



హవేళిఘనాపూర్(మెదక్): స్వీట్లు పంచుకుంటున్న ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకులు



చిన్నశంకరంపేటలో..



రేగోడ్‌లో..